క్లుప్తంగా

ప్రచారంలో వైఎస్సార్ సీపీ ముందంజ



నిడదవోలు సమిశ్రగూడెంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడికు మద్దతుగా ఆటోలో ప్రచారం

నిడదవోలు రూరల్: ఎన్నికల సమరానికి సైరన్ మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ను శనివారం విడుదల చేయడంతో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో జోష్ పెరిగింది. కాగా వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఫైనల్ జాబితాను శనివారం ఖరారు చేశారు. నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా జి.శ్రీనివాస్ నాయుడును ప్రకటించడంపై వైఎస్సార్ సీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు మద్దతుగా ప్రచారం ప్రారంభించారు. ఊరూరా ఆటోలపై ప్రచారం చేస్తూ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడును గెలిపించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా 'పిట్టా'



పిట్టా శ్రీనివాస్

తాళ్లపూడి: వైఎస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా అన్నదేవరపేటకు చెందిన పిట్టా శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చినట్టు ఆయన తెలిపారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీ గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, మండల పార్టీ నాయకులు శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.


విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి



గోపాలపురంలో మండల అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో శివజ్యోతి

గోపాలపురం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలని గోపాలపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.లక్ష్మీశివజ్యోతి అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో శివజ్యోతి మాట్లాడుతూ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.వనజాక్షి, దేవరపల్లి సీఐ కె.బాల సురేష్, ఎస్ఐ కర్రి సతీష్‌కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


టీకాలతో ఆరోగ్యానికి భద్రత



చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

నల్లజర్ల: టీకాలు వేసుకోవడం ద్వారా ఆరోగ్యానికి భద్రత, భరోసా లభిస్తుందని నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టరు తెల్లం గంగాధరావు అన్నారు. జాతీయ టీకా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో ఆయన మాట్లాడుతూ టీకాల వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి సంరక్షణ లభిస్తుందన్నారు. పుట్టిన పిల్లలకు తల్లి పాల తర్వాత ఎక్కువ రక్షణ ఇచ్చేవి టీకాలేనన్నారు. అందుకే పిల్లలకు ఐదేళ్ల వచ్చే వరకూ క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాస్



ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను అభినందిస్తున్న సిబ్బంది

తాళ్లపూడి: వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా గరగ శ్రీనివాస్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు రావడం జరిగింది. గత 21 ఏళ్లుగా ఒకేషన్ సెబ్జెక్టులో పనిచేస్తున్నట్టు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించడంతో పాటు, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

గోపాలపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా వనిత

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గం అభ్యర్థిగా రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ప్రకటించారు. ఆమె అభ్యర్థిత్వం ఖరారు కావడంతో పార్టీ శ్రేణులు శనివారం సంబరాలు జరుపుకున్నారు.



తానేటి వనిత, రాష్ట్ర హోం శాఖా మంత్రి

పూర్తి పేరు	డాక్టర్ తానేటి వనిత
భర్త పేరు	డాక్టర్ తానేటి శ్రీనివాసరావు
ప్రస్తుత హోదా	కొవ్వూరు ఎమ్మెల్యే, రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
విద్యార్హతలు	ఎమ్మెస్సీ (జువాలజీ)
పుట్టిన తేదీ	24-06-1974
రాజకీయ నేపథ్యం	

వనిత తండ్రి జొన్నకూటి బాబాజీరావు గోపాలపురం ఎమ్మెల్యేగా 1994-99, 1999-2004 మధ్య పనిచేశారు. వనిత భర్త డాక్టర్ తానేటి శ్రీనివాసరావు (ఎండీ జనరల్) తాడేపల్లిగూడెంలో శ్రీనివాస ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. తానేటి వనిత 2009 ఎన్నికల్లో గోపాలపురం నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2012లో పార్టీలో ఏర్పడిన అంతర్గత విభేదాల కారణంగా పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. అధికారంలో లేకపోయినా పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేశారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కొవ్వూరు నుంచి రెండోసారి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. గత రెండేళ్లుగా రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు.

సేవామూర్తికే మరోసారి టికెట్



నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

అభ్యర్థి పేరు	గెద్దం శ్రీనివాస్‌నాయుడు
పార్టీ	వైఎస్సార్ సీపీ
ప్రస్తుత హోదా	నిడదవోలు ఎమ్మెల్యే
స్వస్థలం	పెద్దేవం గ్రామం (కొవ్వూరు మండలం)
తల్లిదండ్రులు	కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే జీఎస్ రావు, వెంకటలక్ష్మి
భార్య పేరు	సుమలత
పిల్లలు	వరుణ్‌సాయి, సౌమ్యశ్రీ
పుట్టిన తేదీ	17-06-1968
కులం	కాపు (హిందూ)
చదువు	బ్యాచ్‌లర్ ఆఫ్ ఇంజినీరింగ్ (మెకానికల్), ఎంబీఏ (అమెరికాలో)
వృత్తి	పారిశ్రామిక వేత్త

రాజకీయ నేపథ్యం : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ పీసీసీ అధ్యక్షుడు, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే జీఎస్ రావు కుమారుడు గెద్దం శ్రీనివాస్‌నాయుడు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 21,688 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపొందారు.

- 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి.
- 2014లో నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరు నియోజకవర్గాల్లో ఎన్నికల క్యాంపైనింగ్.
- 2013లో నిడదవోలు నియోజకరవర్గంలో 56 పంచాయతీల గాను కాంగ్రెస్ తరపున అభ్యర్థులను ఎంపిక చేసి 29 మంది సర్పంచులను గెలిపించారు.
- 2013లో నిడదవోలు నియోజకర్గంలో 33 వ్యవసాయ సహకార సంఘాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున 23 మందిని గెలిపించారు.
- 1994 నుంచి 2004 వరకు కొవ్వూరు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర వహించారు.

సామాజిక సేవలు : కరోనా మహమ్మారి సమయంలో ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు పలు సామాజిక సేవా కార్యాక్రమాలు చేపట్టారు. తన సొంత నిధులు రూ.25 లక్షలు సీఎం రిలిఫ్‌ఫండ్‌కు అందజేశారు. పట్టణంలో ప్రభుత్వం ఆసుపత్రిలో సొంత ఖర్చుతో ఆక్సిజన్ సదుపాయం, బాలింతలు, గర్భిణుల వార్డులో రెండు ఏసీలను ఏర్పాటు చేశారు.

కొవ్వూరు అభ్యర్థిగా తలారి వెంకట్రావు

పేరు	తలారి వెంకట్రావు
ప్రస్తుత హోదా	గోపాలపురం ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్
విద్యార్హత	డిప్లొమా ఇన్ పాలిటెక్నిక్ (మెకానికల్)
కుటుంబ నేపథ్యం	భార్య వరంజ్యోతి (గృహిణి), ముగ్గురు కూతుళ్లు
రాజకీయ నేపథ్యం	



తలారి వెంకట్రావు

1992 నుంచి కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా ఉండేవారు. 1999 నుంచి గోపాలపురం టికెట్ ఆశిస్తున్నారు. వైఎస్సార్ హయాంలో లిడ్ క్యాప్ డైరెక్టర్‌గా పని చేశారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేస్తున్నారు. 2014లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా గోపాలపురం నుంచి టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుపై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019లో అదే వెంకటేశ్వరరావుపై పోటీ చేసి 37,643 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2024 జనవరి 20వ తేదీ నుంచి కొవ్వూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్నారు.

కాపుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత



దేవరపల్లిలో కాపు కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న హోంమంత్రి తానేటి వనిత

దేవరపల్లి: కాపు సామాజిక వర్గం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. దేవరపల్లిలో పోలీస్‌స్టేషన్ సమీపంలో నిర్మించనున్న శ్రీకృష్ణ దేవరాయ కాపు యువజన సంఘం కమ్యూనిటీ భవనానికి శుక్రవారం రాత్రి మంత్రి తానేటి వనిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా కాపుల కోసం ప్రత్యేకించి కాపు నేస్తం వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఐదేళ్ల పాలనలో కాపుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.33,623 కోట్లు ఖర్చు చేసిందన్నారు. రానున్న రోజుల్లో కాపులకు మరిన్ని పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. టీడీపీ కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. ఏ ప్రభుత్వంలో కాపు సామాజికవర్గానికి మేలు జరిగిందో ఆలోచన చేయాలని ఆమె కోరారు. ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ మంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యే తలారి వెంకట్రావుల సహకారంతో కాపుల సామాజిక భవనానికి ప్రభుత్వం సుమారు 20 సెంట్ల స్థలం కేటాయించిందన్నారు. కాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు మాట్లాడుతూ దేవరపల్లిలో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనానికి రూ.లక్ష విరాళం ఇవ్వనున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధనరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, సర్పంచ్ కడిమి వీరకుమారి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు మేడిబోయిన గంగరాజు, ఉపసర్పంచ్ వెలగా సాంబశివరావు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దుగ్గిన గంగాధరరావు, మండల సేవాదళ్ చైర్మన్ మాధవరపు వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న హోంమంత్రి తానేటి వనిత

నల్లజర్ల: ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చి అండగా నిలుస్తుందని హోంమంత్రి తానేటి వనిత అన్నారు. శుక్రవారం రాత్రి నల్లజర్లలోని అల్లాడ రామయ్య కల్యాణ మండపంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ముగ్గురు బాధిత కుటుంబాలకు ఆమె పంపిణీ చేశారు. పోతవరం గ్రామానికి చెందిన గోవాడ సత్యవతికి రూ.70 వేలు, వీరాస్వామికి రూ.58 వేలు, తెలికిచెర్లకు చెందిన పల్లి శివరామకృష్ణారెడ్డికి రూ.75 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నూతికుర్తి లక్ష్మణరావు, ఎంపీటీసీలు చిడిపి చింతయ్య, పాపా నాగేశ్వరరావు, బండి చిననాగరాజు, ఉపసర్పంచ్ నక్కా పండు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- తిమ్మరాజుపాలెంలో 153 మందికి రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ



తిమ్మరాజుపాలెంలో మహిళలకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని తిమ్మరాజుపాలెం ఎస్‌కేఎస్ ఫంక్షన్ హాల్‌లో తిమ్మరాజుపాలెం, సూరాపురం, అట్లపాడు, కలవచర్ల, మునిపల్లి గ్రామాలకు చెందిన 153 మంది లబ్ధిదారులకు శనివారం రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతిల్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కల నెరవేర్చటమే ధ్యేయంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, సర్పంచులు ముప్పిడి చంద్రశేఖర్, వెలగన నరేష్, ఎంపీటీసీ సభ్యులు పడాల రంగారావు, బయ్యే కృష్ణబాబు, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉప్పులూరి రామకృష్ణ, తహసీల్దార్ వి.నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి కేవీ సుబ్బన్న, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకే యాభై శాతం సీట్లు



కొవ్వూరులో బైక్ ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు: రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో యాభై శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సీట్లు కేటాయించడం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ అభ్యర్థి తలారి వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం సీఎం జగన్ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేయనున్న అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో మేము సిద్ధం అంటూ వెంకట్రావు ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న కల్లబొల్లి కబుర్లను రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. గడచిన 59 నెలలుగా సీఎం జగన్ అందించిన సువర్ణపాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టనున్నారని అన్నారు. కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన జగనన్నకి తాను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, నాయకులు కంఠమణి రమేష్, గోలి శ్రీనివాస్, సుంకర రాయుడు, మారిన రామకృష్ణ, పోసిన శ్రీకృష్ణ దేవరాయలు, చాగల్లు మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు జుట్టా ఏడుకొండలు, అక్షయ పాత్ర శ్రీనివాస రవీంద్ర, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ భూపతి ఆదినారాయణ



హాజరైన సభ్యులు

- అధికారులను ఆదేశించిన మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ
- నిడదవోలులో కౌన్సిల్ అత్యవసర సమావేశం

నిడదవోలు: ప్రస్తుత వేసవిలో పట్టణంలో తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు, అధికారుల సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. వేసవిలో పట్టణ శివారు ప్రాంతాలకు సైతం మంచినీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని మంచినీటి సరఫరా రిజర్వాయర్ల నిర్వహణ, అన్నపూర్ణ నగర్‌లో పైపులైన్, ఇంటర్ కనెక్షన్లు, ఆరో వార్డులోని పాత పంగిడి రోడ్డులో పైపులైను వేయుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అజెండాలోని 16 పనులకు గాను సుమారు రూ.60 లక్షల మంజూరు చేసేందుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోదావరిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

కొవ్వూరు: గోష్పాదక్షేత్ర సమీపాన శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సుమారు యాభై నుంచి 55 ఏళ్ల వయస్సు ఉండవచ్చని పట్టణ పోలీసులు చెబుతున్నారు. మృతుడి వద్ద ఏ విధమైన ఆధారాలు లభ్యం కాలేదన్నారు. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని హెడ్ కానిస్టేబుల్ జె.శ్రీనివాసరావు తెలిపారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నల్లజర్ల: ఈ నెల 18వ తేదీ సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంఈఓ-1 వై.సత్యనారాయణ, ఎంఈఓ-2 భగవతి చెప్పారు. శనివారం వారిద్దరూ తూర్పుచోడవరం జెడ్పీ హైస్కూలు పరీక్షా కేంద్రంలో వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ నల్లజర్ల జెడ్పీ హైస్కూలు, సెయింట్ క్లారెట్స్, శశి స్కూల్, దూబచర్ల, పోతవరం, అనంతపల్లి, తూర్పుచోడవరం జెడ్పీ హైస్కూళ్లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 1,348 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని చెప్పారు. సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఉదయం 8.30 గంటలకే పీరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు.

పెద్దేవంలో సీసీ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన



పెద్దేవంలో సీసీ రోడ్డు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న తలారి వెంకటరావు

తాళ్లపూడి: గడపగడపకూ మన ప్రభుత్వం నిధులు మంజూరు చేసి గ్రామాల్లో మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని కొవ్వూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తలారి వెంకటరావు అన్నారు. తాళ్లపూడి మండలంలోని పెద్దేవంలో శనివారం రూ.10 లక్షలతో డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు మాట్లాడుతూ పెద్దేవం ఎస్సీ ఏరియాలో 300 మీటర్ల సీసీ డ్రైనేజీ పనులు చేపట్టడం వల్ల మురుగు నీటి ఇబ్బందులు తొలగనున్నాయని అన్నారు. కార్యక్రమంలో పెద్దేవం సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, నాయకులు తోట రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిర్రా గంగరావు, వైఎస్సార్ సీపీ నాయకులు యాండపల్లి వెంకటరావు, బట్టు సుబ్బారావు, కవల నాగేశ్వరరావు తదితర పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో కాపులకు ప్రాధాన్యం కల్పించాలి

పార్టీలో ముద్రగడ చేరికపై నాయకుల హర్షం



కొవ్వూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాపు సంఘం నాయకులు

కొవ్వూరు: నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న కాపు సామాజికవర్గానికి వైఎస్సార్ సీపీలో తగిన ప్రాధాన్యం కల్పించడంతో పాటు సామాజికవర్గాన్ని సమన్వయ పరిచే విధంగా నియోజకవర్గ సమన్వయకర్తను నియమించాలని కాపు సంఘం నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని సత్యవతినగర్‌లో కాపు సంఘం నాయకులు సమావేశమయ్యారు. వారు మీడియాతో మాట్లాడుతూ కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్ సీపీలో చేరడంపై హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 50 వేలకు పైగా కాపు సామాజికవర్గం ఓట్లు ఉన్నాయని, అదే సామాజికవర్గం నేతను సమన్వయకర్తగా నియమించడం ద్వారా పార్టీకి మేలు చేకూరుతుందన్నారు. సామాజిక వర్గాన్ని పార్టీకి అనుకూలంగా మార్చుకునే అవకాశం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. మాజీ ఏఎంసీ చైర్మన్లు బండి పట్టాభి రామారావు, వల్లభశెట్టి గంగాధర శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గంధం శేషసాయి, పట్టణ పార్టీ మాజీ కన్వీనర్ మైపాల రాంబాబు, పట్టణ పార్టీ గౌరవ అధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు సిద్ధన శ్రీనివాస్, తాళ్లపూడి మండల కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, కాపు రాష్ట్ర జేఏసీ సభ్యుడు తోట రామకృష్ణ, కాపు సంఘం నాయకులు యాళ్ల నరసింహారావు, గంటా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగాన్ని మరువలేం



నిడదవోలులో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు

నిడదవోలు: రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని మరువలేమని ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు అన్నారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్‌లో నిడదవోలు వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పొట్టిశ్రీరాములు త్యాగనిరతిని కొనియాడారు. కార్యాక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముంగండి కృపానందం, వాసవీక్లబ్ అధ్యక్షుడు బచ్చు లక్ష్మణరావు, కార్యదర్శి ఉప్పల సతీష్, కేదారిశెట్టి సత్యనారాయణ, కొనిజేటి వెంకటనారాయణ, మానేపల్లి నాగేశ్వరరావు, చిలకల మల్లికార్జునరావు, మానేపల్లి వెంకటరమణ, ఆలమూరి రాజా పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

గోపాలపురం: మండలంలోని పెద్దగూడెం ఎంపీయూపీ స్కూల్‌లో శనివారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. తెలుగు ప్రజల కోసం ఆత్మ బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని హెచ్‌ఎం తాళ్ల వెంకట సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమలాపురపు వెంకటేశులు, హిదయతుల్లా, సీఆర్‌పీ కె.నాగరాజు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

నల్లజర్ల: తెలుగు ప్రజల విముక్తి కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని అనంతపల్లి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు చిక్కాల నాగేశ్వరావు అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు 123 జయంతిని పురస్కరించుకుని నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జెడ్పీ హైస్కూలు వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో గుళ్లపూడి వెంకటరత్నం, వాసవీ క్లబ్ సభ్యులు నారాయణ శ్రీనివాస్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.